

# మైక్రోఫైనాన్స్ పల్స్

సంచిక 11 – జనవరి 2022

# విశ్లేషణ అధికారులు

## ఈక్విఫాక్స్

కిరణ్ సముద్రాల
వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
kiran.samudrala@equifax.com

శృతి జోషి
అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
shruti.joshi@equifax.com

వందనా పాంచాల్
సీనియర్ ఎగ్జిక్యూటివ్ -
అనలిటిక్స్
vandana.panchal@equifax.com

## సిడ్బి

చంద్ర శేఖర్ తాన్వి
చీఫ్ జనరల్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి
erdav@sidbi.in

రంగదాస్ ప్రభావతి
డెప్యూటీ జనరల్ మేనేజర్ – ఈఆర్‌డిఏవి
erdav@sidbi.in

రమేష్ కుమార్
అసిస్టెంట్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి
rameshk@sidbi.in

# సూచిక


కార్యనిర్వాహక సారాంశం 04

సంక్షిప్తాలు మరియు పదకోశం 05

మైక్రో ఫైనాన్స్ పరిరంగం అవలోకనం 06

రుణ వితరణ పోకడలు 09

పరిరంగం రిస్క్ ప్రొఫైల్ 12

భౌగోళిక అవగాహన 14

సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్ – మధ్య ప్రదేశ్ 17

ఆకాంక్ష జిల్లాలు 22

మైక్రో ఫైనాన్స్ పరిరంగం సంవత్సరం పై సంవత్సరం నిర్వహణ 24

# కార్యనిర్వాహక సారాంశం

మైక్రో ఫైనాన్స్ పల్స్ 11వ సంచిక సెప్టెంబర్ 30, 2021 నాటికి సమర్పించబడిన డాటా ఆధారంగా మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ వృద్ధిని కవర్ చేసింది.

సెప్టెంబర్ 30, 2021 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 2,26,123 కోట్ల దగ్గర నిలవగా, ఇందులో బ్యాంకులు SFBలు మరియు NBFC-MFI లు పోర్ట్ఫోలియో బకాయిలలో 90 శాతం కంటే ఎక్కువ సహకారం అందించాయి మరియు రుణ వితరణ సొమ్ములో 95 శాతం సహకారం అందించాయి. మైక్రో ఫైనాన్స్ పరిరంగం త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో జూన్, 2021 పై సెప్టెంబర్, 2021 లో 2 శాతం వృద్ధిని సాధించాయి. NBFC-MFI లు సెప్టెంబర్, 2021 లో జూన్, 2021 పై అత్యధికంగా 14 శాతం వృద్ధిని సాధించాయి మరియు త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో జూన్, 2021 పై సెప్టెంబర్ 2021 లో 10 శాతం వృద్ధిని సాధించాయి. బ్యాంకుల పోర్ట్ ఫోలియో బకాయిలు జూన్, 2021 పై సెప్టెంబర్, 2021 లో 3 శాతం దిగజారాయి.

రుణ వితరణ జరిగిన రుణాల సంఖ్య త్రైమాసికం JAS' 20 పై JAS' 2194 శాతం పెరిగింది మరియు రుణ వితరణ అదే సమయంలో 96 శాతం పెరిగింది. అన్నీ త్రైమాసికాలలో 30 వేల నుండి 40 వేల టికెట్ సైజ్ పరిమాణంలో అతి ఎక్కువ రుణాలు వితరణ అయ్యాయి. సగటు టికెట్ పరిమాణం JAS' 20 త్రైమాసికం పై JAS' 21 త్రైమాసికంలో 1 శాతం పెరిగింది.

అన్ని రుణ అపరాధ బక్కెట్లు జూన్, 2021 పై సెప్టెంబర్, 2021 లో దిగజారాయి. 60-89 రోజుల రుణ అపరాధ బక్కెట్టు జూన్, 2021 త్రైమాసికంలో తప్ప అన్ని త్రైమాసికాలలో అతి తక్కువ రుణ అపరాధం నమోదు చేసింది

తమిళనాడు రాష్ట్రం రూ. 29,335 కోట్లు పోర్ట్ ఫోలియో బకాయిలతో ప్రథమ స్థానంలో నిలిచి, దేశం మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 13 శాతం సహకారాన్ని అందించింది. సెప్టెంబర్ 30, 2021 నాటికి తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్, కర్ణాటక మరియు ఉత్తర ప్రదేశ్ టాప్ 5 రాష్ట్రాలుగా నిలిచాయి. టాప్ 5 రాష్ట్రాలలో, పశ్చిమ బెంగాల్లో 90+ రుణ అపరాధం మొత్తం పరిరంగం రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది.

మధ్య ప్రదేశ్ రాష్ట్రం సమగ్ర రాష్ట్ర ముఖచిత్రంలో కవర్ చేయబడింది. సెప్టెంబర్ 30, 2021 నాటికి మధ్య ప్రదేశ్ రాష్ట్ర పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 13,920 కోట్ల దగ్గర నిలిచింది. ఈ పోర్ట్ ఫోలియో బకాయిలకు అత్యధికంగా NBFC-MFI లు, వాటి తరువాత బ్యాంకులు సహకరించాయి. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో త్రైమాసికం JAS' 21 లో రూ. 4,340 కోట్ల రుణాలు పంపిణీ చేయడం జరిగింది. NBFC ల మరియు బ్యాంకుల సగటు టికెట్ పరిమాణం రాష్ట్రం మొత్తం సగటు టికెట్ పరిమాణం కన్నా ఎక్కువగా నిలిచింది. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధాలు మొత్తం మైక్రో ఫైనాన్స్ పరిరంగం రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది.

ఈ సంచికలో మైక్రో ఫైనాన్స్ పరిరంగంలో సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని అంచనా వేయడం జరిగింది. మార్చి, 2020 నుండి దేశం మొత్తంలో లాక్ డౌన్ వలన మైక్రో ఫైనాన్స్ పరిరంగం కూడా తగ్గుదల చూసింది. రుణాల సోర్సింగ్ అక్టోబర్, 2019 – సెప్టెంబర్, 2019 సమయంతో పోలిస్తే అక్టోబర్, 2019 నుండి సెప్టెంబర్ 2020 సమయంలో పరిమాణం పరంగా 28 శాతం తగ్గుదల చూడగా, విలువ పరంగా 24 శాతం తగ్గుదలని చూసింది. కాని మైక్రో ఫైనాన్స్ పరిరంగం తిరిగి విస్తరణ మోడ్ కి తిరిగివచ్చి, అక్టోబర్ 2020 – సెప్టెంబర్, 2021 సమయంలో పరిమాణం పరంగా 35 శాతం మరియు విలువ పరంగా 37 శాతం వృద్ధిని చూపించింది.

# సంక్షిప్తాలు మరియు పదకోశం

- Average Ticket Size (ATS) - సగటు టికెట్ పరిమాణం = Disbursed Amount / Number of Loans = మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current Accounts = ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు
- Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ
- Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు
- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- Aspirational Districts (AD) - Districts (currently 117 in no.) identified by NITI Aayog, GoI, in January 2018, for improvement to enhance Human Development Index, in turn, based on composite indicators like Health & Nutrition, Education, Agriculture & Water Resources, Financial Inclusion, Skill Development and Basic Infrastructure. యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది
- 1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- • 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- • 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- • 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- • 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- • 30 + రుణ అపరాధం = 30-179 డీపీడీ / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- • 90 + రుణ అపరాధం = 90-179 డీపీడీ / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు

- JAS'20 = జులై 2020 నుండి సెప్టెంబర్ 2020
- OND'20 = అక్టోబర్ 2020 నుండి డిసెంబర్ 2020
- JFM'21 = జనవరి 2021 నుండి మార్చి 2021
- AMJ'21 = ఏప్రిల్ 2021 నుండి జూన్ 2021
- JAS'21 = జులై 2021 నుండి సెప్టెంబర్ 2021




# మైక్రోఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం


# సెప్టెంబర 2021 నాటక మైక్రో ఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం

| సెప్టెంబర్ 30 2021 | బ్యాంకులు | SFBs | NBFC-MFIs | NBFCs | Not for profit MFIs | పరిశ్రమ మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ('000) | 24,779 | 12,280 | 23,348 | 6,538 | 785 | 67,730 |
| ప్రత్యక్ష రుణాలు ('000) | 36,981 | 15,411 | 36,059 | 7,161 | 1,030 | 96,642 |
| పోర్ట్ ఫోలియో (కోట్లలో) | 92,725 | 36,863 | 79,932 | 14,621 | 1,982 | 226,123 |
| వితరణ సొమ్ము కోట్లలో జస'21 | 27,439 | 12,037 | 23,838 | 2,866 | 501 | 66,681 |
| సగటు టికెట్ పరిణామం (రూ`) JAS'21 | 35,609 | 34,023 | 34,617 | 41,027 | 28,285 | 35,085 |
| 30+ రుణ అపరాధాలు | 12.96% | 10.59% | 7.51% | 6.51% | 2.60% | 10.14% |
| 90+ రుణ అపరాధాలు | 3.48% | 3.02% | 2.51% | 2.04% | 1.23% | 2.95% |


ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు (వేలల్లో)





ప్రత్యక్ష రుణాలు (వేలల్లో)




పోర్ట్ ఫోలియో (కోట్లలో)




వితరణ సొమ్ము (కోట్లలో) -JAS' 21




Banks SFBs NBFC-MFIs NBFCs Not for Profit MFIs

- MFI పరిశ్రమ యొక్క పోర్ట్ ఫోలియో బకాయిలు సెప్టెంబర్ 30, 2021 నాటికి రూ. 2,26,123 కోట్ల దగ్గర నిలిచింది.
- బ్యాంకులు, SFB లు మరియు NBFC-MFI లు మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 90 శాతం సహకారాన్ని అందించింది మరియు JAS'21 త్రైమాసికంలో వితరణ సొమ్ములో 95 శాతం సహకారాన్ని అందించింది.
- బ్యాంకుల మరియు NBFC ల సగటు టికెట్ పరిమాణం పరిరంగం సగటు టికెట్ పరిమాణం కంటే ఎక్కువగా నిలిచింది.
- NBFC-MFI లు, NBFC లు మరియు లాభాపేక్ష లేని MFI లలో 30+ మరియు 90+ రుణ అపరాధాలు పరిశ్రమ రుణ అపరాధం కన్నా తక్కువగా నిలిచింది.


గమనిక: MFI విభాగంలో ~ 6 కోట్ల ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ఉన్నారు. వినియోగదారులు బ్యాంకులలో, చిన్న విత్తీయ బ్యాంకులలో , నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలతో, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలతో, మరియు లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలతో బహుళ సంబంధాల వల్ల కస్టమర్ల యొక్క ప్రత్యేకమైన సంఖ్యలో తేడా వచ్చింది

# మైక్రో ఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం

పోర్ట్ ఫోలియో (కోట్లలో)

| వివరాలు | Sep' 20 | Dec' 20 | Mar' 21 | Jun' 21 | Sep' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 93,409 | 96,683 | 109,867 | 95,674 | 92,725 |
| SFBs | 42,682 | 38,109 | 38,903 | 35,345 | 36,863 |
| NBFC-MFIs | 70,142 | 73,166 | 79,420 | 72,856 | 79,932 |
| NBFCs | 19,838 | 18,988 | 18,992 | 16,140 | 14,621 |
| లాభాపేక్ష లేని MFIలు | 1,772 | 1,872 | 2,095 | 2,045 | 1,982 |
| పరిశ్రమ మొత్తం | 227,843 | 228,818 | 249,277 | 222,060 | 226,123 |
| Q-o-Q వృద్ధి రేటు % | - | 0% | 9% | -11% | 2% |

రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు




- మైక్రో ఫైనాన్స్ పరిరంగం త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో జూన్, 2021 పై సెప్టెంబర్, 2021 లో 2 శాతం వృద్ధిని చూసింది.
- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో NBFC-MFI లు సెప్టెంబర్ 2020 పై సెప్టెంబర్ 2021 లో 14 శాతం వృద్ధిని సాధించాయి మరియు త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో జూన్, 2021 పై సెప్టెంబర్, 2021 లో 10 శాతం వృద్ధిని సాధించాయి
- బ్యాంకుల పోర్ట్ ఫోలియో జూన్ 2021 పై సెప్టెంబర్ 2021 లో 3 శాతం తగ్గుదల చూపించాయి.



# రుణ వితరణ పోకడలు


EQUIFAX | Powering the World with knowledge ™

# రుణ వితరణ పోకడలు - రుణదాత రకం ప్రకారం

వితరణ చేసిన రుణాల సంఖ్య (లక్షలలో )

| రుణదాత రకం | JAS' 20 | OND' 20 | JFM' 21 | AMJ' 21 | JAS'21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 46 | 101 | 111 | 42 | 77 |
| SFBలు | 12 | 20 | 31 | 9 | 35 |
| NBFC-MFI లు | 32 | 65 | 78 | 19 | 69 |
| NBFC లు | 6 | 8 | 13 | 3 | 7 |
| లాభాపేక్ష లేని MFI లు | 2 | 2 | 3 | 1 | 2 |
| మొత్తం పరిశ్రమ | 98 | 196 | 236 | 74 | 190 |

రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు





- JAS'20 తో పోలిస్తే వితరణ అయిన రుణాల సంఖ్య JAS'21 లో 94 శాతం మరియు రుణ వితరణ సొమ్ము 96 శాతం పెరిగింది.
- అన్ని త్రైమాసికాలని నిరీక్షిస్తే బ్యాంకులు మరియు NBFC-MFI లు అత్యధిక సంఖ్యలో రుణాలను వితరణ చేశారు.
- రుణ వితరణలో పరిమాణము మరియు విలువ పరంగా చూస్తే, JAS' 20 పై JAS' 21 లో చిన్న విత్తీయ బ్యాంకులు అత్యధికంగా వృద్ధిని చూశాయి.

## పరిరంగం టికెట్ సైజ్ పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| Ticket Size | JAS' 20 | OND' 20 | JFM' 21 | AMJ' 21 | JAS' 21 | సంవత్సరం పై సంవత్సరం వృద్ధి శాతం |
|---|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 4 | 35 | 19 | 8 | 18 | 350% |
| 10వేల నుండి 20 వేల వరకు | 16 | 20 | 19 | 8 | 20 | 25% |
| 20 వేల నుండి 30 వేల వరకు | 18 | 32 | 40 | 12 | 33 | 83% |
| 30వేల నుండి 40 వేల వరకు | 24 | 44 | 60 | 17 | 47 | 96% |
| 40 వేల నుండి 50 వేల వరకు | 18 | 29 | 39 | 11 | 29 | 61% |
| 50 వేల నుండి 60 వేల వరకు | 10 | 18 | 27 | 9 | 24 | 140% |
| 60 వేల పైన | 8 | 18 | 32 | 9 | 19 | 138% |
| మొత్తం | 98 | 196 | 236 | 74 | 190 | 94% |
| Q-o-Q loan disbursal growth rate % | - | 100% | 20% | -69% | 157% | - |
| మొత్తం దేశం సగటు టికెట్ పరిణామం | 34724 | 32174 | 38792 | 35781 | 35085 | |
| Q-O-Q ATS growth rate | - | -7% | 21% | -8% | -2% | - |





- అన్ని త్రైమాసికాలలో 30 వేల నుండి 40 వేల టికెట్ సైజ్ కేటగిరి లో అత్యధిక సంఖ్యలో రుణాలు వితరణ చేయబడ్డాయి.
- 30 వేల నుండి 50 వేల టికెట్ సైజ్ కేటగిరి లో 40 శాతం రుణాలు ఇవ్వబడ్డాయి.
- JAS' 20 పై JAS' 21లో సగటు టికెట్ సైజ్ 1 శాతం పెరిగింది.



# పరిరంగం రిస్క్ ప్రొఫైల్

# రుణ అపరాధ ధోరణులు

| త్రైమాసికం | 1-29 రోజుల అపరాధం | 30-59 రోజుల అపరాధం | 60-89 రోజుల అపరాధం | 90-179 రోజుల అపరాధం | 1-179 రోజుల అపరాధం |
|---|---|---|---|---|---|
| సెప్టెంబర్ ' 20 | 15.35% | 3.47% | 0.39% | 0.63% | 19.84% |
| Dec '20 | 7.50% | 4.73% | 3.49% | 4.96% | 20.68% |
| మార్చ్ 21 | 4.55% | 2.90% | 2.01% | 4.12% | 13.58% |
| జూన్' 21 | 14.90% | 10.14% | 3.38% | 3.01% | 31.43% |
| సెప్టెంబర్' 21 | 8.64% | 5.44% | 1.74% | 2.95% | 18.77% |





- అన్ని రుణ అపరాధ బక్కెట్లు జూన్, 2021 లో పోలిస్తే సెప్టెంబర్ 2021 తగ్గుదల చూపించాయి.
- జూన్ 2021 లో తప్ప మిగిలిన అన్ని త్రైమాసికలలో 60-89 రోజుల రుణ అపరాధ బక్కెట్లులో తక్కువ రుణ అపరాధం చూపించాయి.



# భౌగోళిక వ్యాప్తి

Powering the World with knowledge ™


# సెప్టెంబర్ 30, 2021 నాటికి రాష్ట్రం / కేంద్ర పాలిక ప్రాంతం వారీగా పోర్ట్ ఫోలియో బకాయిలు




ఈ మ్యాప్ సాధారణీకరణ దృష్టాంతం కొరకు మాత్రమే తయారుచేయ బడినది. ఇది ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు.
గమనిక: ఈ గ్రాఫ్ సెప్టెంబర్ 2021 నాటికి, సంస్థలు సమర్పించిన డేటా / సమాచారం పై ఆధారపడి తయారు చేయ బడింది
జమ్ము కాశ్మీర్ రాష్ట్రం డాటా ప్రాతినిధ్యం మొత్తం జమ్ము కాశ్మీర్ రాష్ట్ర డాటా సమర్పణ పై ఆధారించబడింది.

- టాప్ 10 రాష్ట్రాలు పోర్ట్ ఫోలియో బకాయిలలో 82 శాతం సహకారాన్ని అందించాయి
- రూ. 29, 335 కోట్ల పోర్ట్ ఫోలియో బకాయిలతో తమిళ నాడు రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది మరియు మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 13 శాతం సహకారాన్ని అందించింది.
- సెప్టెంబర్ 30, 2021 నాటికి తమిళ నాడు, వెస్ట్ బెంగాల్, బీహార్, కర్ణాటక మరియు ఉత్తర ప్రదేశ్ టాప్ 5 రాష్ట్రాలుగా నిలిచాయి.

# సెప్టెంబర్ 30, 2021 నాటికి రాష్ట్రం / కేంద్ర పాలిత ప్రాంతం ప్రకారం 90+ రోజుల రుణ అపరాధాలు





- వెస్ట్ బెంగాల్ రాష్ట్రం లో 90+ రోజుల రుణ అపరాధం పరి రంగం రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది.
- తమిళ నాడు బీహార్, కర్ణాటక మరియు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో 90+ రోజుల రుణ అపరాధం పరి రంగం రుణ అపరాధం కన్నా తక్కువగా నిలిచింది.



# సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం మధ్య ప్రదేశ్

# మధ్య ప్రదేశ్ : రాష్ట్ర ముఖ చిత్రం

| సెప్టెంబర్ 30, 2021 నాటికి మధ్య ప్రదేశ్ రాష్ట్ర ముఖచిత్రం | బ్యాంకులు | SFBs | NBFC - | NBFCs | Not for Profit MFIs | Industry |
|---|---|---|---|---|---|---|
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 1,858 | 919 | 2,800 | 408 | 51 | 6,036 |
| పోర్ట్ ఫోలియో బకాయిలు(కోట్లలో) | 4,277 | 2,236 | 6,552 | 766 | 89 | 13,920 |
| పోర్ట్ ఫోలియో బకాయిలలో మార్కెట్ వాటా | 31% | 16% | 47% | 6% | 1% | - |
| రుణ వితరం సొమ్ము (కోట్లలో) - JAS'21 | 1,434 | 845 | 1,920 | 114 | 27 | 4,340 |
| సగటు టికెట్ పరిమాణం (రూ॰) – JAS'21 | 36,006 | 33,629 | 34,638 | 41,499 | 24,795 | 34,938 |
| 30+ రుణ అపరాధం (POS) | 12.34% | 9.27% | 8.38% | 11.70% | 2.15% | 9.88% |
| 90+ రుణ అపరాధం (POS) | 3.92% | 3.56% | 2.53% | 4.44% | 0.78% | 3.22% |





- సెప్టెంబర్ 30, 2021 నాటికి మధ్య ప్రదేశ్ రాష్ట్ర పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 13,920 కోట్ల దగ్గర నిలిచింది.
- పోర్ట్ ఫోలియో బకాయిలలో NBFC-MFI లు అత్యధిక సహకారాన్ని అందించగా, వాటి తరువాత బ్యాంకులు ఎక్కువ సహకారాన్ని అందించాయి.
- JAS' 21 లో రూ. 4,340 కోట్ల విలువ గల రుణాలు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో వితరణ చేయబడ్డాయి.
- రాష్ట్రం సగటు టికెట్ పరిమాణం తో పోలిస్తే NBFCల మరియు బ్యాంకుల సగటు టికెట్ పరిమాణం ఎక్కువగా నిలిచింది.
- మైక్రో ఫైనాన్స్ పరిరంగంలో ఉన్న 90+ రుణ అపరాధం కన్నా మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో 90+ రుణ అపరాధం ఎక్కువగా నిలిచింది.
- మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రుణ దాతలలో లాభాపేక్ష లేని MFIలు మరియు NBFC-MFI లలో 90+ రుణ అపరాధం అతి తక్కువగా నిలిచింది.

# మధ్య ప్రదేశ్ – పరిరంగం టికెట్ పరిమాణం పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (వేలల్లో)


| Ticket Size | JAS' 20 | OND' 20 | JFM' 21 | AMJ' 21 | JAS' 21 | Y-o-Y వృద్ధి రేటు % |
|---|---|---|---|---|---|---|
| 0k-10k | 22 | 124 | 106 | 39 | 99 | 350% |
| 10k-20k | 81 | 77 | 108 | 32 | 113 | 40% |
| 20k-30k | 125 | 192 | 245 | 52 | 234 | 87% |
| 30k-40k | 171 | 328 | 427 | 83 | 332 | 94% |
| 40k-50k | 122 | 196 | 270 | 51 | 193 | 58% |
| 50k-60k | 80 | 160 | 185 | 41 | 162 | 103% |
| 60k Plus | 51 | 113 | 171 | 33 | 107 | 110% |
| Total | 652 | 1,190 | 1,512 | 331 | 1,240 | 90% |
| Q-o-Q రుణ వితరణ వృద్ధి రేటు % | - | 83% | 27% | -78% | 275% | - |
| మధ్య ప్రదేశ్ ATS ( ` ) | 35,123 | 35,410 | 37,498 | 34,747 | 34,938 | - |
| Q-o-Q ATS వృద్ధి రేటు % | - | 1% | 6% | -7% | 1% | - |




- మధ్య ప్రదేశ్ రాష్ట్రం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో త్రైమాసికం JAS' 20 పై JAS' 21 లో వితరణ చేసిన రుణాల సంఖ్యలో 90 శాతం వృద్ధిని చూసింది
- వితరణ చేసిన రుణాలలో 60 శాతం 20 వేల నుండి 50 వేల టికెట్ పరిమాణం కేటగిరి లో ఉన్నాయి.
- మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో సగటు టికెట్ పరిమాణం త్రైమాసికం AMJ' 21 పై త్రైమాసికంJAS' 21లో 1 శాతం పెరిగింది.

## మధ్య ప్రదేశ్ - పోర్ట్ ఫోలియో పోకడలు


| వివరాలు | Sep' 20 | Dec' 20 | Mar' 21 | Jun' 21 | Sep' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 4,181 | 4,358 | 5,052 | 4,291 | 4,277 |
| SFBs | 2,193 | 2,115 | 2,226 | 2,012 | 2,236 |
| NBFC-MFIs | 5,381 | 5,853 | 6,552 | 5,920 | 6,552 |
| NBFCs | 1,164 | 1,167 | 1,093 | 861 | 766 |
| లాభాపేక్ష లేని MFIలు | 66 | 74 | 83 | 84 | 89 |
| మధ్య ప్రదేశ్ | 12,985 | 13,567 | 15,006 | 13,168 | 13,920 |
| Q-o-Q Growth Rate % | - | 4% | 11% | -12% | 6% |




- పోర్ట్ ఫోలియో బకాయిల పరంగా మధ్య ప్రదేహస రాష్ట్రం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో సెప్టెంబర్ 2020 పై సెప్టెంబర్, 2021 లో 7 శాతం వృద్ధిని చూసింది.
- అన్ని త్రైమాసికాలలో పోర్ట్ ఫోలియో బాకయిలకి 70 శాతం కన్నా ఎక్కువ సహకారాన్ని అందించినవి NBFC-MFIలు మరియు బ్యాంకులు

# మధ్య ప్రదేశ్ – 90 + రోజుల రుణ అపరాధం పోకడలు

| రుణదాత రకం | Sep' 20 | Dec' 20 | Mar' 21 | Jun' 21 | Sep' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 0.42% | 4.25% | 3.10% | 2.50% | 3.92% |
| SFBs | 0.20% | 4.16% | 3.26% | 2.07% | 3.56% |
| NBFC-MFIs | 0.95% | 5.67% | 2.56% | 3.51% | 2.53% |
| NBFCs | 0.92% | 3.01% | 7.24% | 3.24% | 4.44% |
| లాభాపేక్ష లేని MFIలు | 1.04% | 2.44% | 1.68% | 1.06% | 0.78% |
| మధ్య ప్రదేశ్ | 0.65% | 4.73% | 3.18% | 2.93% | 3.22% |




- మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధం జూన్ 2021 లో 2.93 శాతం నుండి సెప్టెంబర్ 2021 లో 3.22 శాతానికి పెరిగింది.
- 90+ రోజుల రుణ అపరాధంలో లాభాపేక్ష లేని MFI లు మార్చి 2021 పై సెప్టెంబర్ 2021లో తగ్గుదల చూశాయి.


**Note** : Delinquencies calculated basis POS




# ఆకాంక్ష జిల్లాలు

# సెప్టెంబర్ 2021 నాటికి ఆకాంక్ష జిల్లాల పర్యావలోకనం


## పోర్ట్ ఫోలియో (కోట్లలో)




## రుణాల వితరణ (కోట్లలో) – Oct'20 to Sep'21




## 30+ and 90+ POS రుణ అపరాధ రుణదాత రకం ప్రకారం




| ఆకాంక్ష జిల్లాల వృద్ధి వివరాలు | డిసెంబర్ 2017 | సెప్టెంబర్ 2021 | వృద్ధి % |
|---|---|---|---|
| క్రియాశీల కస్టమర్ వ్యాప్తి (వేలల్లో) | 4,155 | 8,440 | 103% |
| వితరణ సొమ్ము (కోట్లలో) | 14,374 * | 34,595** | 141% |
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 6,925 | 13,203 | 91% |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 11,175 | 29,975 | 168% |
| 30+ రుణ అపరాధం | 1.54% | 7.47% | - |
| 90+ రుణ అపరాధం | 0.75% | 2.28% | - |

సెప్టెంబర్ 30 నాటికి ఆకాంక్ష జిల్లాల పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 29,975 కోట్ల దగ్గిర నిలబడింది మరియు డిసెంబర్ 2017 తో పోలిస్తే సెప్టెంబర్ 2021 లో 168 శాతం పెరిగింది

ఆకాంక్ష జిల్లాలలో అక్టోబర్ 2020 నుండి సెప్టెంబర్ 2021 వరకు రూ. 34,595 కోట్ల విలువ గల రుణాలు వితరణ చేయడం జరిగింది

బ్యాంకులు మరియు చిన్న విత్తీయ బ్యాంకుల 30+ మరియు 90+ రోజుల రుణ అపరాధం ఆకాంక్ష జిల్లాల 30+ మరియు 90+ రోజుల రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది

Note : *Disbursement January 2017 to December 2017
** Disbursement October 2020 to September 2021
Delinquencies are calculated basis POS





# మైక్రో ఫైనాన్స్ పరిరంగం
# సంవత్సరం పై సంవత్సరం వృద్ధి


# సంవతరం పై సంవత్సరం రుణ వితరణ వృద్ధి

కోవిడ్ మహమ్మారి మరియు చలన శీలత పరిమితులు మైక్రో ఫైనాన్స్ పరి రంగాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. పోయిన మూడు సంవత్సరాలలో మైక్రో ఫైనాన్స్ పరి రంగంపై కోవిడ్ 19 మహమ్మారి ప్రభావాన్ని విశ్లేషించడానికి పోయిన మూడు సంవత్సరాలలో రుణదాతకం ప్రకారం మరియు రాష్ట్రం ప్రకారం పోకడలను సోర్సింగ్, పోర్ట్ ఫోలియో బకాయిలు మరియు రుణ ఆధారం ప్రకారం విశ్లేషించడం జరిగింది.

వితరణ చేసిన రుణాల సంఖ్య (లక్షలలో)





వితరణ సొమ్ము (కోట్లలో)





మార్చి 2020 నుండి దేశ వ్యాప్తంగా లాక్ డౌన్ కారణంగా మైక్రో ఫైనాన్స్ పరి రంగం మందకొడి తనం గమనించింది. రుణాల సోరసింగ్ అక్టోబర్ 2019 నుండి సెప్టెంబర్ 20 సమయంతో పోలిస్తే అక్టోబర్ 2019 నుండి సెప్టెంబర్ 2020 సమయంలో పరిమాణము పరంగా 28 శాతం మరియు విలువ పరంగా 24 శాతం తగ్గింది. అయితే మైక్రో ఫైనాన్స్ పరిరంగం తిరిగి విస్తరణ మోడెకి వచ్చి పరిమాణము పరంగా 35 శాతం అక్టోబర్ 2020 లో మరియు విలువ పరంగా 37 శాతం సెప్టెంబర్, 2021 లో పెరిగింది.

అన్ని రుణదాతలలో మహమ్మారి సమయంలో NBFCలు ఎక్కువగా దెబ్బ తిన్నాయి మరియు రుణ వితరణ అక్టోబర్ 2018 నుండి సెప్టెంబర్ 2019 సమయంతో పోలిస్తే అక్టోబర్ 2019 నుండి సెప్టెంబర్ 2020 సమయంలో పరిమాణం పరంగా 40 శాతం మరియు విలువ పరంగా 30 శాతం తగ్గుదల చూశాయి

## సంవత్సరంపై సంవత్సరం పోర్ట్ ఫోలియో వృద్ధి మరియు 90+ రుణ అపరాధం చలనము




NBFCలు మరియు లాభాపేక్ష లేని MFIలు తప్ప, అన్ని రుణదాత వర్గాలలో సెప్టెంబర్ 2019 పై సెప్టెంబర్ 2020 లో అనుకూల వృద్ధిని చూశాయి

NBFC-MFIలు మాత్రమే సెప్టెంబర్ 2020 పై సెప్టెంబర్ 2021 సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని చూశాయి


సెప్టెంబర్ 2019 లో బ్యాంకులు అతి తక్కువ 90+ రోజుల రుణ అపరాధం చూశాయి కాని సెప్టెంబర్ 2021 లో అన్ని రుణ దాతలలో 90+ రోజుల రుణ అపరాధం అతి ఎక్కువగా నిలిచింది

సెప్టెంబర్ 2019 మరియు సెప్టెంబర్ 2020 తో పోలిస్తే సెప్టెంబర్ 2021 లో 90+ రోజుల రుణ అపరాధం అన్ని రుణ దాతలలో పెరిగింది.

## టాప్ 10 రాష్ట్రాలలో సంవత్సరం పై సంవత్సరం పోర్ట్ ఫోలియో బకాయిలలో వృద్ధి

| టాప్ 10 రాష్ట్రాలు | Sep' 19 (POS ` crore) | Position 2019 | Sep' 20 (POS ` crore) | Position 2020 | Sep' 21 (POS ` crore) | Position 2021 |
|---|---|---|---|---|---|---|
| తమిళ నాడు | 29,383 | 1 | 33,708 | 1 | 29,335 | 1 |
| వెస్ట్ బెంగాల్ | 28,661 | 2 | 33,560 | 2 | 27,932 | 2 |
| బీహార్ | 20,938 | 3 | 24,838 | 3 | 26,791 | 3 |
| కర్ణాటక | 17,244 | 4 | 17,982 | 4 | 19,566 | 4 |
| మహారాష్ట్ర | 13,742 | 5 | 16,717 | 5 | 16,276 | 6 ↓ |
| అస్సాం | 12,508 | 6 | 11,805 | 9 ↓ | 7,007 | 10 ↓ |
| ఉత్తర ప్రదేశ్ | 12,334 | 7 | 14,397 | 6 ↑ | 17,898 | 5 ↑ |
| ఒడిషా | 11,213 | 8 | 12,557 | 8 | 13,882 | 8 |
| మధ్య ప్రదేశ్ | 11,213 | 9 | 12,985 | 7 ↑ | 13,920 | 7 ↑ |
| కేరళ | 8,042 | 10 | 9,271 | 10 | 9,302 | 9 ↑ |

టాప్ 10 రాష్ట్రాలలో 90+ రుణ అపరాధం




- తమిళ నాడు వెస్ట్ బెంగాల్, బీహార్, కర్ణాటక మరియు ఒడిషా రాష్ట్రాలు అదే స్థానంలో నిలబడ గలిగాయి.
- సెప్టెంబర్ 2019 లో 6 వ స్థానంలో ఉన్న అస్సాం రాష్ట్రం సెప్టెంబర్ 2020 లో 9 వ స్థానానికి మరియు సెప్టెంబర్ 2021 కి 10 వ స్థానానికి జరిగింది.
- మధ్య ప్రదేశ్ రాష్ట్రం సెప్టెంబర్ 2019 తో పోలిస్తే సెప్టెంబర్ 2020 లో 7 వ స్థానానికి జరిగింది మరియు సెప్టెంబర్ 2021 లో అదే స్థానంలో నిలిచింది.
- 90+ రోజుల రుణ అపరాధం అన్ని రాష్ట్రాలలో సెప్టెంబర్ 2019 పై సెప్టెంబర్ 2021 పెరిగాయి.

**Note :** Top 10 States identified basis September 2019 POS
90+ delinquency for September 2020 and September 2021 is compared with September 2019.
If 90+ delinquency is higher than the September 2019 then the state is colored in Red otherwise Green.

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత ఎన్నో సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE కు నాయకత్వం వహించింది

## మైక్రో ఫైనాన్స్ లో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గ్రాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి 31, 2021 నాటికి బ్యాంక్ అనేక MFI లకు రూ. 20568 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ సహాయం సుమారు 4 కోట్ల మైక్రో ఫైనాన్స్ సంస్థలకి ప్రయోజనం అందించింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లైయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించడానికి హ్యాండ్‌హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగ్యస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది.

## ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగమ నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

ఈక్విఫాక్స్ ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది, మరియు ఈ సంస్థ 24 దేశాలలో పెట్టుబడులు పెట్టి లేదా కార్యాలయాలు కలిగి ఉంది. ఈ దేశాలు, ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతం. ఈ సంస్థ స్టాండర్డ్ & పూర్స్ (ఎస్ & పి) 500® సూచిక మరియు దాని సాధారణ స్టాక్‌లో సభ్యుడుగా, మరియు న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NYSE) లో EFX చిహ్నం క్రింద వర్తకం చేయబడింది. ఈక్విఫాక్స్ లో ప్రపంచవ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులు ఉన్నారు. క్రెడిట్ పరిశ్రమలో 120 సంవత్సరాలకు పైగా ప్రపంచ వారసత్వంతో, 2010 లో, ఈక్విఫాక్స్ భారత మార్కెట్లో ఉనికిని నెలకొల్పి, సిఐసిగా (CIC – Credit Information Company) పనిచేయడానికి ఆర్బిఐ (RBI) లైసెన్స్ పొందింది. గత 9 సంవత్సరాల్లో, ఈ క్రెడిట్ బ్యూరో 4000+ సభ్యులతో (బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలు సహా) వృద్ధి చెందింది. ఈ సభ్యులు రుణాలు తీసుకున్న మిలియన్ల జనాభా మరియు తిరిగి చెల్లించే సమాచారంపై డేటాను ఈక్విఫాక్స్ కు అందిస్తారు. 2014 లో, ఈక్విఫాక్స్ ఒక విశ్లేషణాత్మక సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా భారతదేశంలో తన అడుగుజాడలను మరింత పెంచుకుంది. ఈక్విఫాక్స్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఈక్విఫాక్స్ యొక్క పూర్తిగా యాజమాన్యంలో ఉన్న విశ్లేషణ సంస్థ. ఇది అసమానమైన అనుకూలీకరించిన విశ్లేషణలను అందించడమే కాకుండా, వ్యాపారాల పనితీరు మరియు వినియోగదారుల జీవితాలు రెండింటినీ సుసంపన్నం చేసే పరిష్కారాలు అందిస్తుంది

## నిరాకరణ

మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్థత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్టుపై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.

గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన అస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్‌లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.

Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

## CONTACT DETAILS

సంప్రదింపు వివరాలు


ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

నో.931, 3 వ అంతస్తు, బిల్డింగ్ నం. 9,
సాలిటైర్ కార్పరేట్ పార్క్  అంధేరి ఘటకోపర లింకు రోడ్డు
అంధేరి (ఈస్ట్), ముంబై – 400 093
టోల్ ఫ్రీ నం.  1800 2093247
ecissupport@equifax.com

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్వావలంబన  భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్
బాంద్రా (ఈస్ట్)
ముంబై - 400 051 మహారాష్ట్ర
టోల్ ఫ్రీ నం. : 1800 226753

www.sidbi.in/en


Copyright © 2022, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.